ENADU

2 8 MAY 2021

## మత్స్యకారుల ఖాతాలలో వేట నిషేధసాయం జమ

యానాం, న్యూస్‌టుడే: యానాం ప్రాంతానికి చెందిన 5,053మంది మత్స్యకారులకు వేసవిలో చేపల వేట నిషేధానికి సంబంధించి రూ.5,500చొప్పున రూ.2.78కోట్లు నగదును వారి ఖాతాలలో గురువారం జమచేసినట్లు మత్స్యశాఖ ఇన్‌ఛార్జి ఏడీ దడాల గొంతెయ్య తెలిపారు. రెండు నెలలకు సంబంధించిన వృద్ధాప్య పింఛను రూ.64.35 లక్షల మొత్తాన్ని 1727 మందికి జమచేశామన్నారు.

## కొవిడ్ కలకలం

**యానాం:** యానాంలో గురువారం 298మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా 38మందికి పాజిటివ్ వచ్చిందని, చికిత్సపొందుతూ ఒకరు మృతి చెందారని ఆరోగ్యశాఖ డీడీ కాశి సత్యనారాయణ తెలిపారు.

ANDHRA JYOTHI

2 8 MAY 2021

## 'రాజ్యాంగ రచనకు బౌద్ధమే ప్రాతిపదిక'

యానాం, మే 27: యానాంకు చెందిన సాహిత్య, సంస్కృతిక సంస్థ కవిసంధ్య ఆధ్వర్యంలో బుద్ద పూర్ణిమను పురస్కరించుకుని బుద్ధ జయంతిని జూమ్ వేదికగా నిర్వహించారు. నాగార్జున విశ్వవిద్యాలయం, బౌద్ధ అధ్యయన కేంద్రానికి చెందిన పదిమంది బౌద్ధ భిక్షులు బుద్దవందనంతో సదస్సు ప్రారంభమైంది. సభకు అధ్యక్షతన వహించిన కవిసంధ్య సంపాదకులు శిఖామణి మాట్లాడుతూ ఆధునిక కాలంలో బౌద్ధాన్ని పునరుజ్జీవింప చేసిన ఘనత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌కు దక్కుతుందన్నారు. నాగార్జున విశ్వవిద్యాలయం ఆచార్యులు చల్లపల్లి స్వరూపారాణి మాట్లాడుతూ అంబేడ్కర్ రాజ్యాంగ రచనలో బౌద్ధాన్ని ప్రాతిపదిగా తీసుకున్నారని, అందుకు ఈ మాత్రం ప్రజాస్వామ్యం అయినా నిలిచిందన్నారు. డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి, బేందాళం కృష్ణారావు, దాట్ల దేవదానంరాజు తదితరులు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సమావేశానికి ముమ్మిడి చిన్నారి ఆహ్వానం పలికారు. ఈ సదస్సులో కోరాటి జగ్గరావు, దారా సుబ్బరాజు, సీహెచ్ రాం, కేవీ సురేష్‌కుమార్, జి.మల్యాద్రి, కె.రెడ్డి, కోయి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

SAKSHI

2 8 MAY 2021

## కమ్యూన్ పంచాయతీలను ఏర్పాటు చేయాలి

యానాం: నియోజకవర్గంలో స్థానిక పాలనా సౌలభ్యం కోసం కమ్యూన్ పంచాయతీలను ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం పుదుచ్చేరి ప్రధాన కార్యదర్శి, కేంద్ర హోమ్‌శాఖ కార్యదర్శికి వినతిపత్రం పంపినట్లు దరియాలతిప్ప గ్రామపెద్ద సబ్బతి శ్రీనివాసరావు విలేకరులకు తెలిపారు. గతంలో పుదుచ్చేరి 71 విలేజ్ పంచాయతీలు, 5 కమ్యూన్ పంచాయతీలు, కారైకల్‌లో 27 విలేజ్ పంచాయతీలు ఉండేవన్నారు. అయితే యానాంలో స్థానిక సంస్థలైన కమ్యూన్ పంచాయతీలను ఏర్పాటు చేయకపోవడంతో సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. తక్షణం కమ్యూన్ పంచాయితీలను ఏర్పాటుచేయాలని కోరినట్లు తెలిపారు.

## వేట నష్టపరిహారం అందజేత

**యానాం:** సముద్రంలో వేట నిషేధం వల్ల నష్టపోతున్న మత్స్యకారులకు ప్రభుత్వం రూ.5,500 చొప్పున ఆయా కుటుంబాలకు త్వరలో ఇవ్వనున్నట్టు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ గురువారం తెలిపారు. వచ్చే నెల 14 లోగా వేట నిషేధ కాలం పూర్తవుతుందని, ఈ నేపథ్యంలో పరిహారం సొమ్మును అందజేస్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు.

**రేషన్‌కార్డుకు రూ.3 వేలు..**

కరోనా వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు రూ.3 వేలు చొప్పున ప్రభుత్వం ఆర్థికసాయం అందిస్తుందని ఇందుకు సుమారు రూ.105 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు.

### యానాంలో 32..

యానాం: నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల్లో గురువారం 32 కరోనా పాజిటివ్ కేసులు నిర్ధారణ అయినట్లు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి డిప్యూటీ డైరెక్టర్ కె.సత్యనారాయణ ప్రకటనలో తెలిపారు. ప్రతి ఒక్కరూ కోవిడ్ నిబంధనలు పాటించాలని మాస్క్ ధరించి, భౌతిక దూరాన్ని పాటించాలని కోరారు.

2 8 MAY 2021

PRAJA SAKTHI

## రాజ్యాంగంలో బౌద్ధం విలువలు

**ప్రజాశక్తి - యానాం**

భారత రాజ్యాంగంలో బౌద్ధ విలువలను అంబేద్కర్ పొందుపరిచారని పలువురు వక్తలు అన్నారు. 'కవిసంధ్య' ఆధ్వర్యంలో బుద్ధ పూర్ణిమను పురస్కరించుకుని గురువారం ఆన్‌లైన్ సమావేశాన్ని నిర్వహించారు. కవిసంధ్య సంపాదకులు శిఖామణి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాగార్జున విశ్వవిద్యాలయం ఆచార్యులు స్వరూపారాణి మాట్లాడారు. ఆధునిక కాలంలో బౌద్ధానికి పునర్జీవనం పోసిన ఘనత అంబేద్కర్‌కే దక్కిందన్నారు. రాజ్యాంగ రచనలో ఆయన బౌద్ధాన్ని ప్రాతిపదికగా తీసుకున్నారని తెలిపారు. అందుకే ఈ మాత్రం ప్రజాస్వామ్యమైనా నిలిచిందన్నారు. డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి మాట్లాడుతూ ఆధునిక సంక్షోభ జీవితానికి బౌద్ధం ఒక గొప్ప వెలుగు అని కొనియాడారు. బెందాళం కష్ణారావు తెలుగు సాహిత్యంలోని బౌద్ధ రచనలను పరిచయం చేశారు. దాట్ల దేవదానంరాజు మాట్లాడుతూ గొప్ప ఆదర్శాలున్నా బౌద్ధమత పతనానికి కారణాలేమిటో అన్వేషించాలన్నారు. ముమ్మిడి చిన్న ఆహ్వానం పలికారు. ఈ సదస్సులో కోరేటి జగ్గారావు, దారా సుబ్బరాజు, సిహెచ్.రామ్,